ప్రజాశక్తి

శుక్రవారం 3 జనవరి 2025 | 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పెదనందిపాడు-ప్రత్తిపాడు మండలాల మధ్య గ్రామాల్లో కొంత పొలం సాగవగా, ఖాళీగా ఉన్న మరికొన్ని పొలాలు

పాక్షికంగా రబీ సాగు

50 శాతం విస్తీర్ణంలో కూడా పంటలేయని రైతులు - పెరిగిన పొగాకు విస్తీర్ణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల నూర్పిడి ముగిసిన తరువాత నిర్వహించే రబీ సాగు ఈ ఏడాది పాక్షికంగానే జరుగుతోంది. గత ఖరీఫ్‌లో సాగు చేయని ప్రాంతాల్లో కూడా రబీ పంటలను వేయడానికి రైతులు ఆసక్తి కనబర్చడం లేదు. పెట్టుబడి పెట్టినా కనీసం మద్దతు ధరలు వస్తాయన్న నమ్మకం సన్నగిల్లడంతో రబీ సాగు కూడా రైతులు ముందుకు రావడం లేదు. అధికారులు కూడా రబీ లక్ష్యాలను భారీగా తగ్గించారు. వరి, అపరాలు, ఇతర ఆహారధాన్యాలు తరువాత రబీ సాగులో ప్రధానంగా సాగు అయ్యే పంటలను కూడా ఈ ఏడాది ఇప్పటి వరకు ఎక్కువగా సాగు జరగలేదు.

ప్రధానంగా ఖరీఫ్‌లో వరి సాగు చేసిన రైతులు రెండో పంటగా జొన్న, మొక్కజొన్న, శనగ, మినుము, పెసర తదితర పంటలను రబీలో సాగు చేస్తారు. గత ఖరీఫ్‌లో ఖాళీగా ఉన్న భూముల్లో మాత్రం కొద్ది మంది వరి సాగు చేయగా మిగతా వారు శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేశారు. గతేడాది రబీలో 1.70 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. ఈఏడాది మరికొంత విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. కానీ ఈ పరిస్థితి కన్పించడం లేదు. గుంటూరు జిల్లాలో 1.85 లక్షల ఎకరాల్లో రబీ పంటలు సాగు చేస్తారని అధికారులు అంచనా వేసినా ఇప్పటి వరకు 85 వేల ఎకరాల్లోనే రబీ పంటలు వేశారు. జిల్లాలో 2200 ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా 1200 ఎకరాల్లోనే వేశారు. జొన్న 50 వేల ఎకరాలకు గాను 15 వేల ఎకరాలు, మొక్కజొన్న 52 వేల ఎకరాలకు గాను 26 వేల ఎకరాలు, శనగ 20 వేల ఎకరాలకు 15 వేల ఎకరాలు,

2లో

పంట సొమ్ముతో గుమస్తా పరారీ

- కోల్డ్ స్టోరేజీలోని రూ.5కోట్లకుపైగా శనగపంట విక్రయం
- రైతు, కౌలురైతు సంఘం నాయకుల ఎదుట రైతుల ఆవేదన

మెయిన్ పేజీలో

నడింపాలెంలో ఇఎస్ఐ ఆస్పత్రి

6.35 ఎకరాల స్థలం కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రత్తిపాడు మండలం నడింపాలెం వద్ద 100 పడకల ఇఎస్ఐ ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నడింపాలెంలో 6.35 ఎకరాల స్థలం ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు కేంద్రం నుంచి అనుమతి తెచ్చిన ఇఎస్ఐ ఆస్పత్రిని చిలకలూరిపేట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అయితే ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రజలకు ఉపయోగపడే విధంగా జాతీయ రహదారికి దగ్గరగా ఉండే నడింపాలెం వద్ద ఉన్న భూమిని గుర్తించారు. దీంతో నడింపాలెంలో ఇఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కార్మికులకు ఇఎస్ఐ ఆస్పత్రికి వెళ్లాలంటే విజయవాడ వెళ్లాల్సి వస్తోంది. గుంటూరులో డిస్పెన్సరీ ఉన్నా పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. దీంతో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయడం ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాకు చెందిన కార్మికులకు కూడా ఉపయోపడుతుందని భావిస్తున్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

- వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం తెస్తాం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య,
- వరికపూడిసెల ప్రాజెక్టు పనులు సత్వరం చేపట్టాలి
- పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్రంలోని ఎన్‌డిఎ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, దీనిపై ప్రభుత్వాలను ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం పెంచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి

2లో

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, కార్మికులు, ఇతర నాయకులు

పంచాయతీ కార్మికులకు సిపిఎం మద్దతు

విధుల్లోకి తిరిగి తీసుకోవాలని చేబ్రోలులో కొనసాగిన ఆందోళన

ప్రజాశక్తి - చేబ్రోలు

అక్రమంగా తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మండల కేంద్రమైన చేబ్రోలులో పంచాయతీ కార్మికుల ఆందోళన గురువారమూ కొనసాగింది. ఆందోళన శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస నియమాలు పాటించకుండా, కార్మికులను అక్రమ పద్ధతిలో తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలను సైతం ఉల్లంఘించి, ఇష్టానుసారంగా తొలగించడం ఏమిటని, పైగా కార్మికులపై

2లో

2లో

పేలోడ్ నింగికెగిరిన విజయోత్సాహంతో సంస్థ సభ్యులు

స్వేచ్ఛాసాట్ తొలిదశ పేలోడ్ విజయవంతం

రూ.320 కోట్లతో హైవే పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-వెల్దుర్తి

పల్నాడు జిల్లాలో గత మూడేళ్లలో రూ.4 వేల కోట్ల విలువగల హైవే రోడ్డు మంజూరు చేయించుకున్నామని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. వెల్దుర్తి మండలం దావుపల్లి నుండి యర్రగొండపాలెం మండలం మల్లపాలెం వరకు రూ.320 కోట్లతో 22 కిలోమీటర్లు మేర నిర్మించే హైవే పనులకు ఆయన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ముందుగా మాచర్లకు వచ్చిన ఎంపీకి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి ఎరిక్సిన్‌బాబులు స్వాగతం పలికారు. ఎంపి మాట్లాడుతూ పల్నాడు ప్రాంత రైతులు వాణిజ్య పంటలు ఎక్కువగా పండిస్తూంటారని, మంచి రవాణా సౌకర్యాలుంటే రైతులు తమ పంటలను సకాలంలో

2లో

హైవే రోడ్డు పనులకు శంకుస్థాపన శిలాఫలకం వద్ద ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మూడ్రోజులపాటు రైల్వే గేటు బంద్

ప్రజాశక్తి - దుగ్గిరాల

అత్యవసర మరమత్తుల నిమిత్తం దుగ్గిరాల రైల్వే స్టేషన్‌కు దక్షణ వైపున ఉన్న రైల్వే గేటును శుక్ర శని ఆది వారం మూడు రోజులపాటు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మూసివేయనున్నట్లు రైల్వే శాఖ అధికారులు మండల స్థాయి అధికారులకు తెలిపారు. ఈ మేరకు ప్రయాణికులు గమనించి వేరే మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు.

నిర్మల ఫార్మసీలో తరగతులు ప్రారంభం

విద్యార్థులకు ప్రత్యేకంగా ఓరియెంటేషన్ కార్యక్రమం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో విద్యార్థులకు గురువారం ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ప్రథమ సంవత్సరం బీ.ఫార్మసీ మరియు ఫార్మా డి విద్యార్థుల తరగతుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 428 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా రెగ్యులేటరీ అఫైర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్కే ఆశా బేగమ్ తన స్వాగత ప్రసంగంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులను ప్రేరణాత్మక సందేశాలను అందించారు. విద్యార్థులకు తమ విద్యాభ్యాసాన్ని క్రమశిక్షణతో సాగించి, సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలని సూచించారు. అధ్యాపకులకు విద్యార్థుల విజ్ఞానపరమైన అభివృద్ధికి మాత్రమే కాకుండా భావోద్వేగపరమైన సహాయాన్ని అందించాలనే దిశగా మార్గదర్శకత్వం ఇవ్వాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి లేకుండా సానుకూల వాతావరణం కల్పించి, వారి విద్యా ప్రయాణానికి మద్దతు అందించాలనే సూచనలు ఇచ్చారు. కళాశాల ప్రెసిడెంట్ సిస్టర్ శౌరీలు మాట్లాడుతూ తల్లిదండ్రులు కళాశాలకు విచ్చేసి విద్యార్థుల ప్రోగ్రెస్ తెలుసుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి, డాక్టర్ యు.స్పందన, డాక్టర్ నరసింహ నాయక్, జి.సాయి శ్రీలక్ష్మిపాల్గొన్నారు.

జాతీయ కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రం శెట్టి రాముకు అభినందనలు తెలుపుతున్న కాపు, ఎస్సీ, బిసి నేతలు

జాతీయ కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎర్రంశెట్టి రాము

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జాతీయ కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంటిఎంసీ పరిధిలోని ఉండవల్లి గ్రామానికి చెందిన ఎర్రం శెట్టి రాము ను గురువారం జాతీయ కాపు సంఘం అధ్యక్షులు కర్ణ మురళీకష్ణ నాయుడు నియమించారు. ఈ సందర్భంగా ఉండవల్లి గ్రామానికి చెందిన కాపు నేత తోట సాంబశివరావు, ఎస్సీ సెల్ నాయకులు దొప్పలపూడి జ్యోతి బస్, నాగరాజు, బీసీ నేతలు దేవర ధన భార్గవ, తుపాకుల కోటి, మైనార్టీ నాయకులు భాష, అజీజ్ తదితరులు ఎర్రం శెట్టి రామును కలిసి, అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

స్వేచ్ఛాసాట్ తొలిదశ పేలోడ్ విజయవంతం

ప్రజాశక్తి తెనాలి రూరల్

రక్షణ, ఎయిరోస్పేస్ అంకుర సంస్థ ఎన్-స్పేస్‌టెక్ రూపొందించిన తొలి యూహెచ్‌ఎఫ్ కమ్యూనికేషన్ పేలోడ్ విజయవంతమైనట్లు సంస్థ సహవ్యవస్థాపకురాలు, సిఈఓ కొత్తమాసు సాయిదివ్య వివరాలు వెల్లడించారు. భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ప్రయోగించిన పీఎస్‌ఎల్‌వీ-సీ60తో నింగిలోకి పంపిన పేలోడ్‌నుంచి డేటా బదిలీ జరుగుతోందని సంతోషం వ్యక్తంచేశారు. సంస్థ సహవ్యవస్థాపకుడు, రఘురామ్ కొత్తమాసు, డైరెక్టర్లు కుమార్ కొత్తమాసు, మణిశంకర్‌తో కలిసి గురువారం విలేకర్లకు తెలిపారు. పూర్తి స్వదేశీ సామర్థ్యంతో, ఉపగ్రహ కమ్యూనికేషన్‌లో వినూత్నతను ప్రతిబింబించే స్వేచ్ఛాశాట్-వీఓ మిషన్ పేరుతో 'ఇస్రో', పోయెం-4 (పీఓఈఎం-4) ప్లాట్‌ఫాం ద్వారా గత నెల 30వ తేదీ రాత్రి ఈ ప్రయోగం చేపట్టినట్టు గుర్తుచేశారు. బుధవారం రాత్రి 9.20 నుంచి పేలోడ్ నుంచి డేటా రావటం ఆరంభమైందని తెలిపారు. పేలోడ్ డిజైన్, అవసరమైన కంపోనెంట్స్ తయారీ, టెస్టింగ్‌తో సహా ఏడాదిపాటు తమ ఇంజినీర్లు రూపొందించిన తొలి దశ పేలోడ్ జయప్రదంగా కార్యకలాపాలను ప్రారంభించటం తమ కష్టానికి తగిన ప్రతిఫలంగా సాయిదివ్య తెలిపారు. యూహెచ్‌ఎఫ్ కమ్యూనికేషన్ వ్యవస్థల కచ్చితమైన నిర్ధారణ, భవిష్యత్‌లో ఉపగ్రహ సాంకేతికలలో అభివద్ధికి తమ ప్రయోగం మార్గాన్ని సుగమం చేస్తుందని సాయిదివ్య చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీని పెంపొందించే పరిష్కారాలను సష్టించటంలో తమ ప్రయోగం మరో ముందడుగుగా చెబుతూ, విస్తత ఫ్రీక్వెన్సీ శ్రేణులు కవర్ చేయటంలో, కమ్యూనికేషన్ సామర్థ్యాలను మరింత మెరుగుపరచటమే లక్ష్యంగా చేపట్టే తమ భవిష్యత్ ప్రయోగాలకు భరోసా లభించిందన్నారు. కార్యక్రమంలో కొత్తమాసు ప్రణతి పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనపై మంత్రితో డేగల ప్రభాకర్ చర్చ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో భారీ, మధ్య,చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్‌ను కోరారు. జిల్లాలో ఉన్న వనరులను ఆయన వివరించారు. పలు పరిశ్రమల స్థాపనపై చర్చించారు. సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దేశ గతిని మార్చిన మన్మోహన్‌సింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : భారతదేశ గతి ని ప్రగతి వైపు మరల్చిన మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థపై చెరగని ముద్ర వేశారని అని మాజీ ఎంపి యలమంచిలి శివాజీ అన్నారు. గుంటూరు భారతీయ విద్యా భవన్‌లో గురువారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు అనేక పార్లమెంటరీ ఫైనాన్స్ స్థాయి కమిటీలలో సభ్యునిగా మన్మోహన్ సింగ్‌తో అనేక సందర్భాలలో కలిసి పనిచేసినట్లు చెప్పారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో పేదలకు పని కల్పించారని, సంపూర్ణ విద్యా హక్కుని కల్పించి ప్రజలను చైతన్య పరిచారని, సమాచార చట్టం హక్కు ద్వారా సామాన్యులకు చేరువయ్యారని చెప్పారు.

ఆందోళనకు మద్దతుగా మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి

పంచాయతీ కార్మికులకు సిపిఎం మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ఆరోపణలు ఎందుకని నిలదీశారు. దీనిపై కార్మికులకు అండగా తామూ పోరాడతామన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకుంటే కార్మికులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని చెప్పారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధలు పోతాయి అనుకుంటే, బతుకులు బుగ్గిపాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల టెండర్ 2024 మార్చి 31తో ముగిసినా ఇప్పటివరకు టెండర్ రెన్యువల్ చేయకపోవడం నిబంధనలను తుంగలో తొక్కడమేనని అన్నారు. పంచాయతీ కార్మికులు టెండర్ రెన్యువల్ సందర్భంలో కూడా పంచాయతీ కార్మికుల నుండి డబ్బులు తీసుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. టెండర్ రెన్యువల్ చేయడానికి అధికారులకు 9 నెలలు పట్టిందంటే కార్మికుల పట్ల ఏ పాటి శ్రద్ధ ఉందో అర్థహవుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి చింతల శ్రీను, సిపిఎం శాఖ కార్యదర్శి పల్లా అదిశేషు, రాఘవమ్మ, పెరికల సుజాత, రాయపూడి సీత, ఏరా శివమ్మ, బాణాల ప్రభాకర్ పాల్గొన్నారు.

పాక్షికంగా రబీ సాగు

(మొదటి పేజీ తరువాయి)

పెసర 26,500 ఎకరాలకు గాను 7 వేల ఎకరాలు, మినుము 15 వేల ఎకరాలకు 7 వేల ఎకరాలు సాగు చేశారు. పొగాకు 2500 ఎకరాలు సాగు చేస్తారని అంచనా వేయగా 8500 ఎకరాల్లో వేశారు.

పల్నాడు జిల్లాలో మొత్తం 1.40 లక్షల ఎకరాల్లో రబీ పంటలు వేస్తారని అంచనా వేయగా 65 వేల ఎకరాల్లోనే వేశారు. వీటిల్లో జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా కేవలం 19 వేల ఎకరాల్లో వరి సాగు అయింది. జొన్న 1200 ఎకరాలకు గాను ఎనిమిదెకరాలు మాత్రమే చేశారు. మొక్కజొన్న 22 వేల ఎకరాలకు గాను 17 వేల ఎకరాలు, శనగ 30 వేల ఎకరాలకు గాను 16 వేల ఎకరాలు, పెసర 1300 ఎకరాలకు గాను 140 ఎకరాలు, మినుము 5 వేల ఎకరాలకు 2600 ఎకరాలు సాగు చేశారు. పొగాకు 4500 ఎకరాలు సాగు చేస్తారని అంచనా వేయగా 11,500 ఎకరాల్లో వేశారు. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన తరువాత రెండో పంటగా కొంతమంది పంటలేమీ వేయలేదు. ఈ ఏడాది సాగర్‌లో పూర్తి స్థాయిలో నీరున్నా ఇంకా రబీ సాగు ఊపందుకోలేదు. రబీ సాగు జనవరి చివరికి ముగుస్తుందని అధికారులు తెలిపారు. అక్టోబరు 1 నుంచి జనవరి 31 వరకు రబీ పంటలు వేస్తారు. అయితే మూడు నెలలు ముగిసినా ఇంకా 50 శాతం కూడా సాగు జరగలేదు. ప్రధానంగా ఈ ఏడాది ప్రభుత్వం నుంచి పెట్టుబడి రాయితీ అందకపోవడం, ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు కనీస మద్దతు ధరలు రాకపోవడంతో రైతులు రబీ సాగుపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే అన్నిపంటల కంటే పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో అనూహ్యంగా పొగాకు సాగు అంచనాలకు మించి రెట్టింపు సాగైంది.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రూ.6 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధారాదత్తం చేస్తోందని, బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసిందని విమర్శించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాకపోవడంతో దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. విద్యుత్ ఒప్పందాలలో మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి రూ.17,500 కోట్ల అవినీతి వెల్లడైనా ఆ ఒప్పందాలు రద్దు చేయకుండా, లంచమిచ్చిన ఆదానిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అదానీ కంపెనీలతో ఒప్పందాల వల్ల ప్రజలపై రూ.లక్ష కోట్ల కోట్ల భారం పడుతుందన్నారు. రెవెన్యూ భూ సదస్సుల్లో క్షేత్ర స్థాయిలో రైతుల భూముల సమస్యలు పరిష్కారం కావడం లేదని చెప్పారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో వరికిపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్లో నిధులేమీ కేటాయించకుండా నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ శాఖకు చెల్లించాల్సిన రూ.14 కోట్లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బిజెపి అందుకు విరుద్ధంగా కార్పొరేట్ వ్యవసాయానికి అనుకూలంగా చట్టాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తవుతున్నా మహిళలకు ఉచిత బస్సు పథకం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 పంపిణీలో చర్యలే చేపట్టలేదన్నారు. ఖరీఫ్, రబీ ముగుస్తున్నా రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం నింపుతామని చెప్పారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయులు నాయక్, జి.రవిబాబు, ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.320 కోట్లతో హైవే పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

తరలించి విక్రయించుకోవచ్చనని చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాంటే మెరుగైన రవాణా సౌకర్యాలు అవసరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా గమ్యస్థానాలకు, ఆసుపత్రులకు చేరుకోవచ్చున్నారు. రూ.4 వేల కోట్లతో చేపట్టిన హైవే పనుల్లో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. దానిలో భాగంగానే దావుపల్లి- మల్లపాలెం రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని చెప్పారు. కొండమోడు-పేరేచర్ల, చీరాల-నర్సరావుపేట రోడ్డు పనులు కూడా పనులు మొదలై రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి, ప్రతి మండల కేంద్రం నుండి అరగంటలో జాతీయరహదారికి చేరుకునే విధంగా లక్ష్యాన్ని పెట్టుకుని పనిచేస్తున్నామని చెప్పారు. వాటర్‌గ్రిడ్‌కు రెండ్రోజుల్లో టెండర్లు పిలుస్తామని, దీని ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. తాళ్లపల్లి వద్ద రూ.25 కోట్లతో కేంద్రీయ విద్యాలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరికపూడిసెల ప్రాజెక్టుకు అటవీ అనుమతులు ఎంపీ కృషితోనే వచ్చాయన్నారు. ఎరిక్సన్‌బాబు మాట్లాడుతూ చెంచు, సుగాలిలు నివశించే అత్యంత వెనుకబడిన ప్రాంతం గుండా వెళ్ళే రోడ్డు మార్గాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం పల్లెపండుగ కార్యక్రమంలో నిర్మించిన వజ్రాల పాడు, హనుమాపురం, రామచంద్రపురం తండా, శిరిగిరిపాడు, మండాది గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభోత్సవాలు, వెల్దుర్తిలో రూ.50 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రం, ఐటీడీఏ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, డ్వామా పీడీ పీడీ సిద్దలింగమూర్తి, ఇన్‌చార్జి తహశీల్దార్ షేక్‌బాషా, ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధుయాదవ్, కళ్లం రామాంజిరెడ్డి, దారునాయక్, జూలకంటి అక్కిరెడ్డి, పులుసు శివారెడ్డి, సామినేని నరసయ్య, పంగులూరు అంజయ్య, నర్రా గురవారెడ్డి, మండలపు రామకృష్ణ, జల్లెల కొండలు, వజ్రం నాయక్ పాల్గొన్నారు.

హెచ్‌ఎం శ్రీధర్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు : గ్రామీణప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యశిస్తున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి శ్రీధర్ కృషి అభినందనీయని వట్టిచెరుకూరు మండల విద్యాశాఖ అధికారులు గరిమెళ్ల సత్యనారాయణమూర్తి, డి.నిర్మల అన్నారు. వట్టిచెరుకూరు మండలం, లేమల్లెపాడు మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ 2023, 2024 విద్యా సంవత్సరాల్లో ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరైన సందర్భంగా ఎంఇఒలు గురువారం ఆయనను అభినందించారు. శ్రీధర్ విద్యార్థుల విద్యాభివద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాల ద్వారా అటు విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రశంసలు పొందుతున్నాడని అన్నారు. తన సొంత జీవితం నుంచి కొంత మొత్తం వెచ్చించటంతోపాటు దాతల సహకారంతో తరగతి గదులకు గ్రిల్స్, చక్కటి గ్రంథాలయం, క్రీడా పరికరాలు, సుబుద్దిన్ భోజనం వంటి నిరంతరం కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సేవలో తరించటం ఇతర హెఎంలకు, ఉపాధ్యాయులకు ఆదర్శం అన్నారు. శ్రీధర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28లోగా పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వ తేదీలోపు జీవన్ ప్రామాణ్ అప్లికేషన్ ద్వారాగానీ, జీవన్‌ప్రాన్ ప్లస్ అప్లికేషన్ ద్వారాగానీ సంబంధిత ఉపఖజానా కార్యాలయంలో సమర్పించాలని జిల్లా ఖజానా, లెక్కల అధికారి వి.స్వామినాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. బయోమెట్రిక్ సరిగ్గా లేని వారు, ఆరోగ్యం సరిగా లేనివారు, మంచానికి పరిమితమైన వారు సంబంధిత ఉపఖజానా కార్యాలయంలో తెలియజేస్తే సంబంధిత ఖజానా సిబ్బంది పెన్షనర్ వద్దకు వచ్చి లైఫ్ సర్టిఫికెట్‌ను ధృవీకరిస్తారని తెలియజేశారు.

అవగాహన కార్యాలయంలో శ్రీశ్రీ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు : ఆధునిక ఆంధ్రసాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాందీప్రస్తావన చేసిన మహాకవి శ్రీశ్రీ అని పలువురు సాహితీవేత్తలు అన్నారు. అవగాహన ఆధ్వర్యంలో గురువారం అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో శ్రీశ్రీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్లా అశోక్ మాట్లాడుతూ శ్రీశ్రీ తెలుగులో వినూత్న కవితా ప్రయోగశీలిగా, అభ్యుదయ కవితామార్గ ప్రవర్తకుడిగా భావ కవితా యుగంలో భాషలో వస్తువులో, చందస్సులో కొత్త పోకడలు సృష్టించిన సత్కవిగా తెలుగు సాహితీ చిత్రపటంలో విశేషఖ్యాతి ఆర్జించాడన్నారు. మహాప్రస్తాన, మరోప్రపంచం, చరమరాత్రి, ఖడ్గసృష్టి, అనంతం లాంటి రచనలు శ్రీశ్రీ ప్రతిభకు ప్రతీకలుగా నిలుస్తున్నా యన్నారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగువాడి జీవనాడిని, కవితావేడిని లోకమంతా పలికించిన ఉద్యమ స్ఫూర్తికెరటం శ్రీశ్రీ అని అన్నారు. కవి బండిజమదగ్ని మాట్లాడుతూ తన ప్రతిభాపాఠవాలతో అనితర సాధ్యమైన కవితాతత్వంతో తెలుగు సాహితీ రంగాన్ని శాసించి, తెలుగు సాహితీ లోకాన కలకాలం నిలిచిపోయే ఓ శాసనం శ్రీశ్రీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాయని యార్లగడ్డ లక్ష్మీ, సాహితీవేత్త పి.ఎస్.మూర్తి, న్యాయవాది ఎ.హరి నివాళి అర్పించారు.

కాకుమాను ఎంపీడీవో కార్యాలయ

జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను ఎంపీడీవో ఆఫీసులో మినిట్స్ పుస్తకం చించివేత ఘటన పై ఉన్నతాధికారులు స్పందించారు. ఈ సంఘటనకు బాధ్యులుగా గుర్తించి జూనియర్ అసిస్టెంట్ వినోద్ ని సస్పెండ్ చేస్తూ జడ్పీ డిప్యూటీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటన జరిగి నెలరోజులు దాటినా చర్యలు తీసుకోకపోవ డంపై ఎమ్మెల్యే రామాంజనేయులు సైతం ఆగ్రహం వ్యక్తంచేశారు. స్పందించిన అధికారులు చర్యలు చేపట్టారు.

పేకాట స్థావరాలపై దాడి

19 మంది జూదరుల అరెస్ట్

రూ.1.24 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని బ్రహ్మణపల్లి, జూలకల్లు గ్రామాల శివారులలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై గురువారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 19మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నైజ1.24లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను పట్టణ ఎస్సై మెహన్ తెలిపారు. బ్రహ్మణపల్లి గ్రామ శివారు లోని వివేరా రెస్టారెంట్‌లో రహస్యంగా పేకాట నిర్వహిస్తు నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై మోహన్ సిబ్బందితో రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్‌లోని ఒక గదిలో 13మంది వ్యక్తులు పేకాట ఆడుతూ ఉన్నారని, వారిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి రూ. 60.885 నగదు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అలాగే జూలకల్లు గ్రామ శివారు ప్రాంతంలోని కంది పొలాల్లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాటా స్థావరంపై దాడి చేశారు. జూదమాడుతున్న 6గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 64,070 నగదు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిని కోర్టుకు హాజరుపరుస్తామని ఆసాంఘీక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ వెంకట్రావ్ తెలియజేశారు. పరిసర ప్రాంతాల్లో ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులుకు చెప్పాలన్నారు. చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 49/2024

బిట్వీన్ :
పసుపులేటి సాంబ్రాజ్యం .... పిటీషనర్
అండ్
1) షేక్ బీబీ జాన్
2) రామనాథం అంజలి .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను క్రెడిటార్ ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 20-1-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 20-1-2025

సింగాల రామమోహనరావు,
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ : **94406 59278**

మహారాజశ్రీ
అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No:26/2016,
in
O.S.No:31/2002

Beetween
పారా ఆంజనేయులు ... డి.హెచ్.ఆర్
వర్సెస్
రెడ్డి మాసు రామసుబ్బయ్య (డైడ్) ఎల్.ఆర్.ఎస్ రెడ్డి మాసు రామ కోటమ్మ వగైరాలు .... జె.డి.ఆర్‌లు
To
JDR No :5) చలి చీమల మస్తానమ్మ
W/o మస్తానయ్య, గంటావారిపాలెం గ్రామం,
వేల్పూరు ఫోస్టు, వినుకొండ మండలం,
పల్నాడు జిల్లా
ప్రస్తుత నివాసం :కాకాని గ్రామం, నర్సరావుపేట మండలం, పల్నాడు జిల్లా
JDR No :9) రెడ్డి మాసు మల్లమ్మ,
D/o రామ సుబ్బయ్య, గంటావారిపాలెం గ్రామం,
వేల్పూరు ఫోస్టు, వినుకొండ మండలం,
పల్నాడు జిల్లా

పై నెంబరు E.Pలో శ్రీ కోర్టు వారు మీకు Order 21 Rule 66 CPC ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ అగునట్లు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందునిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 08-01-2025వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
అద్దంకి
తేది : **02-01-2025** ఇట్లు
పంచాగ్నుల రమేష్
డి.హెచ్.ఆర్ తర్పు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : **9948788290**

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 18/2024

బిట్వీన్ :
బొమ్ము శివనాగిరెడ్డి .... పిటీషనర్
ఎదిరి
బొమ్ము సోమిరెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు,
ఆర్1 : బొమ్ము సోమిరెడ్డి, తండ్రి : సాంబిరెడ్డి, కొత్తబొమ్మువానిపాలెం, కొల్లిపర పోస్టు మరియు మండలం, గుంటూరుజిల్లా.

పై కోర్టులో పిటీషనర్ మీపై క్రెడిటార్ ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసి యున్నందున మీ హాజరు కొరకు ది. 6-1-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 6-1-2025

యం.కె.దీనదయాళ్
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : **9490451232.**

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
A.S 221/2024

మాచర్ల శ్రీరామమూర్తి...అప్పిలెంట్
ఎదిరి
దామర్ల వీరబ్రహ్మం..రెస్పాండెంట్
To,
దామర్ల వీరబ్రహ్మం S/o రామయ్య, విశ్రాంత ఉద్యోగి, సంతగుడిపాడు గ్రామం, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.

మీపై పై నెంబరు అప్పీలను అప్పిలెంట్ దాఖలు చేసి ఉండి మీకు కోర్టు ద్వారా రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకోని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయుటకై ఉత్తర్వులు ఇచ్చినందున మీరు స్వయంగా కానీ అడ్వకేటు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట ది.10-01-2025 న ఉదయం 10:30 ని.లకు హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు పై అప్పిలు చట్టప్రకారం తీర్మానం చేయబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా: **10-01-2025**

ఇట్లు.
గొట్టిపాటి వెంకట సుబ్రహ్మణ్యం,
అప్పిలెంటు తరపు అడ్వకేట్,
అరండల్ పేట, నరసరావుపేట.
సెల్ నెం.**8309594090.**

Notice
IN THE COURT OF THE PRL.DIST AND SESSIONS JUDGE:: GUNTUR
Crl.M.P.No.267/2024 in Crl.Appeal No. /2025

Between:
Union of India,Rep.by Drugs Inspector .... Petitioner/Appellant
And
M/s Koch Roganics,Rep. by Its Prop. Kolli. Venkateswara Reddy & Another ... Respondents
To,
R-1: M/s Koch Roganics,Rep. by Its Prop. Kolli. Venkateswara Reddy,
R-2: Kolli Venkateswara Reddy,S/o.Siva Rami Reddy, Both are Undavalli Centre, Tadepalli Mandal,Guntur Dist.

పై నెంబరు పిటీషనులో 1&2 వ రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:08-01-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-01-2025

B.S.R.కృష్ణ ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
4/2అరండల్ పేట, గుంటూరు.

బహిరంగ ప్రకటన

గుంటూరు సీటి వాస్తవ్యులైన 1. కిలారు రాజేష్ 2. బొర్రా పద్మావతి 3. మరిపూడి మంజు వాణి, 4. కందుల రామకృష్ణ 5. ముప్పాళ్ళ శ్రీ కీర్తి వారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్లు అయిన 1. కిలారు రాజేష్ 2. బొర్రా పద్మావతి 3. మరిపూడి మంజు వాణి, 4. కందుల రామకృష్ణ 5. ముప్పాళ్ళ శ్రీ కీర్తి ఐదుగురు కలిసి గుంటూరు సీటి, 10/1, ఆరండల్పేట, డోర్ నెం. 6-10-22 నందు **'IKYA BUILDERS'** అను పేరుతో ఒక ఫరంను ఏర్పాటు చేసి భాగస్వామ్యంతో వ్యాపారం నిర్వహించుకొను నిమిత్తం ది.11-03-2020వ తేదిన వారు ఐదురుగు కలిసి ఒక పార్టనర్ షిప్ దస్తావేజు వ్రాయించుకుని దానిని ద.నెం. 124/2020గా గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిస్ట్రార్ చేయించుకోని ఉన్నారు. అదేవిధంగా **'IKYA BUILDERS'** తరపున Managing partner గా కిలారు రాజేష్ గారు వ్యవహరించే విధంగా వారు నియమించుకొని ఇప్పటి వరకు దిగ్విజయంగా వారందరూ కలిసి వ్యాపారం నిర్వహించు కొనుచున్నారు. పైన పేర్కొన నా క్లయింట్లు అందరికి వయస్సు పైబడినందున, ఆరోగ్య రీత్యా వ్యాపార కార్యకలాపాలు సరిగ్గా నిర్వహించలేకపోవుట కారణంగా పై తెలిపిన పార్టనర్ షిప్ దస్తావేజు రద్దు పరుచుకునేందుకు అందరూ కలిసి నిర్ణయించు కోవడమైనది. భవిష్యత్తులో **'IKYA BUILDERS'** అను పేరుతో ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబోమని ఈ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియపరచడమైనది.

దామచర్ల శ్రీనివాసరావు, అడ్వకేట్,
గుంటూరు, సెల్ : 8297230112

In The Court of The Principal Seniar Civil Judge Bapatla.
O.P.No:45/2023,
I.A.No:563/2024

Between :
Chandu Venkata Padmavati ....Petitioner
V/s
Chandu Subbarao S/o Sambaiah, Nagarjuna Nagar, Cherlagudipadu, Gurajala,Palnadu, Dist ....Respondent.

పై నంబరు గల పిటీషన్ లో పిటీషనర్ మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినప్పటికీ తీసుకొనక జాప్యం చేయుచున్నందున గౌరవ కోర్టు వారు మీకు నోటీసును పేపర్ పబ్లికేషన్ ద్వారా ఇచ్చుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు పై తెలిపిన కేసు వాయిదా ది : 10-01-2025 అయిఉన్నది. కావున మీరు ఆరోజున స్వయముగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై తెలిపిన తారీఖున ఉదయం 10:30 గంటలకు సదరు కోర్టు వారు ఎదుట హాజరు అయి మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేదీ : **10-01-2025,**

వూట్ల రామారావు,
అడ్వకేట్, బాపట్ల.
సెల్: **9346910728.**

మహారాజశ్రీ
అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No:155/2016

Beetween
నాగబోయిన శింగారావు ... వాది/పిటీషనరు
వర్సెస్
రావూరి శివప్రసాద్ అలియాస్ తాతయ్య డైడ్)
ఎల్.ఆర్.ఎస్ రావూరి చిన అంజయ్య వగైరాలు .... ప్రతివాదులు/రెస్పాండెంట్లు
To
R3) దొడ్డా అరుణ, W/o మల్లిఖార్జునరావు
అయ్యప్పస్వామి గుడి దగ్గర
J.K.C కాలేజ్ రోడ్, గుంటూరు, గుంటూరు జిల్లా

పై నెంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదిగా చూపబడిన రావూరి శివప్రసాద్ ఎలియాస్ తాతయ్య దావా పెండింగులో వుండగ చనిపోయినందున ఆయనకు కుమార్తె/వారసురాలైన మిమ్ములను మిగతా వారసులతో పాటు ఐ.ఎ.నెంబరు 537/2023 నంబరున Order 21 Rule 4 r/w Sec 151 CPC ప్రకారం చనిపోయిన ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన యీ పిటీషనులో 3వ రెస్పాండెంట్‌గా చూపబడిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందునిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10-01-2025వ తేది ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసియున్నందున పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
అద్దంకి
తేది : **02-01-2025** ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : **9948788290**

WANTED
ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled, Gangmen, Security Guards అభ్యర్థులు కావలెను.
QUALIFICATIONS
High Skilled : Diploma EEE, ECE
Skilled : ITI Electricals, ECE
Gangmen : 10th Class, 132KV, 220KV, 400KV టవర్స్ ఎక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి.
Security Guards : 10th class మరియు శరీర దారుఢ్యం కలిగి ఉండవలెను.
OC అభ్యర్థులకు 60% Marks, Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks, Age : 18 to 40 years.
ఆసక్తిగల అభ్యర్థులు 30 రోజులలోపు సంప్రదించ గలరు.
S.V. RAMANA REDDY
Ho. No. 87/508-5, Sree Nagar Colony, B.camp. KURNOOL. Pin. : 518002
99635 11234

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం.73/2023 ఇన్ ఓ.యస్.నెం. 74/2018

బిట్వీన్ :
Reddybathuni Srinivasa Mallikharjuna Rama Krishna Reddy .... D.Hr.
ఎదిరి
Bathula Mukkeswara Rao .... J.Dr.
To,
Bathula Mukkeswara Rao, S/o Krishnaiah, Thottempudi Village, Tsunduru Mandal, Guntur Dist.

పై కోర్టులో డిహెచ్‌ఆర్ మీపై డిక్రీ అమలు పర్చు నిమిత్తం పిటీషన్ దాఖలు చేసి మీకు అనేక పర్యాయములు ఆర్డరు 21 రూలు 66 నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున మీ హాజరు కొరకు ది. 22-1-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 22-1-2025

సిహెచ్.బి.విజయభాస్కరరెడ్డి,
డి.హెచ్‌ఆర్ తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ : **94410 28238.**

అందరి సమస్యలపైనా మాట్లాడిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలని ప్రజా సంఘాల పిలుపు - క్రోసూరులో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - క్రోసూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన విజయం కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి యుటిఎఫ్ జిల్లా నాయకులు బి.నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాసనమండలిలో ఇప్పటివరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలిచిన అభ్యర్థులందరూ ఈ 18 ఏళ్లలో ఒక్క అవినీతికి కూడా పాల్పడకుండా నిజాయితీగా పనిచేశారని, రాజ్యాంగం విలువలకు కట్టుబడి వ్యవహరిస్తున్నారని చెప్పారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బి.నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతు, కార్మిక, కర్షకులు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి లక్ష్మణరావు అని చెప్పారు. ఆయన్ను గెలిపించుకోవడం మన బాధ్యతన్నారు. కౌలురైతు సంఘం నాయకులు టి.హనుమంతరావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైతులు కల్తీ విత్తనాలతో నష్టపోయినప్పుడు వారికి అండగా లక్ష్మణరావు నిలిచారని, నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేశారని చెప్పారు. కౌలురైతులకు అండగా పలు వేదికలు, సమావేశాల్లో మాట్లాడారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశ, విఆర్ఎ తదితర చిరుద్యోగుల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై పోరాడి, వారి సమస్యల పరిష్కారానికి లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి చేస్తున్నారని చెప్పారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు కె.ప్రకాష్, జి.రామాంజనేయులు, టి.సౌరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, జి.సురేష్, బి.సూరిబాబు, చిన్నం పుల్లారావు, ఆర్.వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, టి.ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పదో తేదీలోపు రేషన్ సరఫరా చేయాలి : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేషన్ బియ్యం సరఫరా, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, ప్రజా సమస్యల వినతలు పరిష్కారంపై అధికారులతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌సూరజ్ ధనుంజయ్ గనోరే గురువారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు అన్నింటిని కార్డు దారులకు అందించాలన్నారు. పదో తేదీలోపు ఇది పూర్తి చేయాలన్నారు. రీ-సర్వే సక్రమంగా చేయాలని, ఎక్కడ అవాంతరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గ్రీవెన్స్‌కు వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, అవి రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. సమావేశంలో డిఎస్ఒ, ఎడి సర్వేయర్, ఆర్‌డిఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

విధుల్లోకి గిరిజన సంక్షేమ పాఠశాల టీచర్లు

ప్రజాశక్తి -రెంటచింతల

40 రోజులపాటు సమ్మెలో పాల్గొన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల టీచర్లు బుధవారం రాత్రి నుంచి విధుల్లో చేరినట్లు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో యూనియన్ నేతల చర్చలు ఫలప్రదమైనట్లు చెప్పారు. డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వటంతో పాటు, ప్రస్తుతం ఇస్తున్న వేతనాలకు రూ.14800ను రూ.24 వేలకు పెంపు, పీజీటీలకు రూ.16 వేల నుండి రూ.26 వేలకు వేతనం, జూనియర్ లెక్చరులకు రూ.18 వేల నుంచి రూ.28 వేలకు వేతనం పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో మాచర్ల నియోజకవర్గంలోని నాలుగు పాఠశాలలో 25 మంది టీచర్లు విధుల్లో చేరారన్నారు.

సొసైటీ ఖాతాల పునరుద్ధరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పరస తాళ్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (తాళ్లూరు సొసైటీ) ఖాతాలు పునరుద్ధరించినట్లు రైతు సంఘం నాయకులు డి.శేషారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీలో ఆడిట్ ద్వారా ఆదాయ పన్ను చెల్లించలేదని నవంబర్ 7వ తేదీన లావాదేవీలు జరగకుండా తాళ్లూరు సొసైటీ ఖాతాలను మూసివేసిన విషయం తెలిసిందే. దీనిపై అధికారులకు వినతిపత్రాలు, ఇతర రూపాల్లో ఉద్యమించిన నేపథ్యంలో ఖాతను అధికారులు పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అధికారులు, ఎమ్మెల్యేకు కృతజ్ఞథలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఉపాధి హామీలో సాంకేతిక వినియోగం

ప్రజాశక్తి -దాచేపల్లి

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ జె.ఎస్.రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు లేకుండా జీపీఎస్ వంటి ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సమావేశంలో ఎంపిపి కె.జాన్, ఎంపిడిఒ రత్నం, ఎపిఒ మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరావు నాయక్, ఉపాధి హామీ డిఆర్‌పిలు పాల్గొన్నారు.

'ఐ లవ్ సత్తెనపల్లి' లైటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన 'ఐ లవ్ సత్తెనపల్లి' అక్రిలిక్ 3డీ లైటింగ్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ బోర్డు ఏర్పాటుతో పట్టణానికి కొత్త శోభ సంతరించుకుందని అన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పొన్నూరు బార్ అసోసియేషన్ న్యాయవాది బేతళా ప్రకాశరావుపై అక్కడి సిఐ, ఎస్ఐ, చేసిన దాడికి నిరసనగా పిడుగురాళ్లలో న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమార్ స్వామి మాట్లాడుతూ దాడి చేసిన పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో అసోసియేషన్ సెక్రెటరీ కె.వెంకటేష్, సభ్యులు కె.కోటేశ్వరావు, బి.దాస్, సీతారామయ్య, అచ్చారావు, ఎం.వెంకటేశ్వర్లు, ప్రశాంత్ నాయక్, వి.రామకృష్ణ, పిచ్చయ్య, కె.వి.కోటేశ్వరావు పి.మణి, పి.నవ్య, లోకేశ్వరి, పల్లవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రి అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్ : సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి కషి చేస్తానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా డాక్టర్ పొట్ల అరుణ కుమారి, జవ్వాజి రామ్మోహన్‌రావు, యెల్లనేడి లక్ష్మీతులసి, శిరిగిరి మణికంఠ, మారెళ్ల స్వామితో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నూతన కమిటీ కృషి చేయాలన్నారు. అనంతరం రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు సత్కరించారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కారంపూడి : ఎపిటిఎఫ్ 2025 క్యాలెండర్, డైరీని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.శ్రీనివాసరెడ్డి గురువారం ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు వి.వేంకటేశ్వరులు నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న, గౌరవాధ్యక్షులు భాష్కర్‌రావు, నాయకులు బాబునాయక్, లక్ష్మికుమారి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఈపూరు

చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా మేజర్ కాల్వల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు డీసీ అధ్యక్షులు గడిపూడి వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని అంగలూరు మేజర్ కాల్వ, కొండాయపాలెం, కొత్తలూరు మైనర్ కాల్వను ఎన్ఎస్‌పి డిఈఈ శ్రీదేవితో కలిసి వేణుగోపాలరావు గురువారం పరిశీలించారు. కాల్వలపై దట్టంగా పెరిగిన కంపచెట్లు, పూడిక పేరుకుపోవడం, సైఫన్లు దెబ్బతిన్న కారణంగా చివరి భూములకు సక్రమంగా సాగునీరు చేరటం లేదని గుర్తించినట్లు వేణుగోపాలరావు చెప్పారు. ఎమ్మెల్యే జీవి సహకారంతో నిధులు సమకూర్చుకొని కాల్వల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పరిశీలనలో ఎన్ఎస్పీ ఏఈఈ విజయ్, కొండాయపాలెం, కొత్తలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు వెంపటి సీతయ్య, వి.అయ్యన్నబాబు, గుండేపల్లి సర్పంచ్ కె.మల్లికార్జునరావు, వనికుంట బి.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ పెడతారా? భూమి తిరిగిస్తారా?

- మై హోం సిమెంట్స్ బాధిత రైతుల నిరసన ప్రదర్శన, ధర్నా
- భూముల సాగుకైనా అవకాశం ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - దాచేపల్లి

మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించండి.. లేదా మా భూములను మాకు వెనక్కు ఇవ్వండి అని రైతులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ మేరకు స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శనగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ మండలంలోని గామాలపాడులో 20 ఏళ్ల క్రిత తమ నుండి సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో కారుచౌకగా భూములు కొని ఇప్పటికీ ఫ్యాక్టరీ నిర్మాణం చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వహిస్తోందని ఆగ్రహించారు. భూములు కొనుగోలు సమయంలో యాజమాన్యం.... భూమి ఇచ్చిన ప్రతి కుటుంబానికీ ఉద్యోగం ఇస్తామని చెప్పిందని గుర్తు చేశారు. భూములిచ్చిన రైతులకు సాగు చేసుకునేందుకు భూమి లేక, ఉద్యోగాలు రాక, పనుల కోసం ఇతర గ్రామాలకు వలసెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వెలిబుచ్చారు. మై హోమ్ సిమెంట్ యాజమాన్యంతో ప్రభుత్వం మాట్లాడి వెంటనే సిమెంట్ కర్మాగారం నిర్మాణం చేయించాలని, భూమి ఇచ్చిన రైతులతో పాటు గ్రామస్తులకు ఉపాధి చూపించాలని కోరారు. ఇది చేయనిపక్షంలో ఆ భూమిని సాగుచేసుకునేందుకు తమకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కుటుంబరావుకు వినతిపత్రం ఇచ్చారు.

తహశీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్తున్న బాధిత రైతులు

రాజ్యాంగాన్ని, మతసామరస్యాన్ని కాపాడాలని సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించిన మార్గాన పురోగమన వైపు దేశాన్ని నడిపించే బదులు తిరోగమన దశలో నడిపించే ప్రయత్నాలు చేస్తుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎం రవి అన్నారు. దేశ సమైక్యత, మతసామరస్యం వెల్లి విరియాలని, స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, ప్రగతి బాటలో 2025నూతన సంవత్సరం లో ముందడుగు వేద్దామంటూ , రాష్ట్ర ప్రజల జీవితాలు మరింత మెరుగు పడాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలని కోరుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని ఉండవల్లి సెంటర్లో బుధవారం రాత్రి నాయకులు ప్రారంభించి, మాట్లాడారు.ఈ సందర్భంగా ఉండవల్లి సెంటర్లో వివిధ వ్యాపార సంస్థల వారికి,స్థానిక ప్రజలకు సిపిఎం శ్రేణులు కరపత్రా లు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు, టి భక్కి రెడ్డి, సంకూరు ఇమ్మానియేల్ రాజు, ఈమని రామారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, సిహెచ్ సుందర రావు, పేరం బాబురావు, కుంభ ఆంజనేయులు, జి చెంచయ్య, షేక్ జానీ, అత్తలూరి వీర వెంకయ్య, గైరబోయిన నాగేశ్వరరావు, పి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో

గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ లో సిపిఎం శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేస్తూ, విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకులు వేముల దుర్గారావు, బి ప్రభాకర్ రావు, వి. శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఒకటో వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ మాట్లాడుతూ సాంప్రదాయం గల దేశంలో మతకలహాలు సృష్టించేందుకు మతోన్మాదులు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. లౌకిక రాజ్యాంగాన్ని తూట్లు పొడిచేందుకు మతోన్మాదులు చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం స్థానిక నాయకులు కే వెంకటేశ్వర్లు, కే నాగేశ్వరావు, వంశీ, ఏ పుల్లయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



మంగళగరిలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలం లోని కాజా గ్రామంలో మనమంతా భారతీయులం ,హిందూ ముస్లిం క్రైస్తవులు ఎవరైనా భరతమాత ముద్దుబిడ్డలే , నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాలు విరివిగా పంపిణీచేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోటేశ్వరి, నరసింహారావు, పాలేటి అప్పారావు, రాధా, లక్ష్మి, మేడా శివయ్య, సత్యమా రెడ్డి పాల్గొన్నారు.

కాజలో

కెఎస్ లక్ష్మణరావు గెలుపునకు కృషి చేయలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



మాట్లాడుతున్న బి లక్ష్మణరావు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేయాలని కోరుతూ నిరుద్యోగ, ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యండి షకీలా బేగం మాట్లాడుతూ శాసన మండలి లో ఉద్యోగ కార్మిక ప్రజల గొంతుక వినబడాలంటే పిడిఎఫ్ ద్వారానే సాధ్యమని అందుకోసం రానున్నటువంటి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా నిలబెడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. పిడిఎఫ్ ఏర్పడిన దగ్గర నుండి నిజాయితీగా ప్రజల సమస్యలను ప్రస్తావించడంతోపాటు, బయట పోరాటాలకు మద్దతుగా శాసనమండలలో వారి గొంతుకుగా నిలుస్తున్నందుకు జరిగే ఎన్నికలలో పిడిఎఫ్ గెలుపు ప్రజల గెలుపుగా ఉంటుందని అన్నారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు జి చంద్రశేఖర్ రెడ్డి, జి రవికుమార్, సిఐటియు నాయకులు పి ధనలక్ష్మి, కే జ్యోతి,బిబీబత్ల్, కే ఆదినారాయణ, నజీరా, భారతి, సిరాజ్, భరత్ చందు, బొమ్మ కంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

10న తాడేపల్లిలో విస్తృత సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రజాశక్తి భవన్ లో ఈనెల 10వ తేదీన జరుగు కేఎస్ లక్ష్మణరావు ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు అన్నారు. ఈ మేరకు తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ సిఐటియు కార్యాలయంలో అంగన్వాడి నాయకురాలు సిహెచ్ సరళ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేముల దుర్గారావు మాట్లాడుతూ లక్ష్మణరావు విజయం కార్మికులు, ఉద్యోగులు తమ విజయం గా భావించి, అన్ని రంగాలలోని కార్మికులు, ఉద్యోగులు, పట్టభద్రులు లక్ష్మణరావుకు విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు బూరుగ వెంకటేశ్వరరావు, ఎసిసి కార్మిక సంఘం నాయకులు సూర్య ప్రకాష్, స్టీవెన్, ఆశ వర్కర్లు కే లక్ష్మి, రేణుక, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

రైతుల అవసరాలకు ఉపసంఘాలు ఏర్పాటు

సాగునీటి సంఘాల తొలి కార్యవర్గ సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలవన వనరుల శాఖ ఆధ్వర్యంలో గురువారం సాగునీటి సంఘాల ప్రాజెక్టు కమిటి(పిసి) తొలి కార్యవర్గ సమావేశం తెనాలి కెడబ్ల్యూడి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పులిపాటి వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది. తెనాలి జలవనరుల శాఖ కార్యాలయ మీటింగ్ హాల్లో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి కృష్ణా వెస్ట్రన్ డెల్టా పరిధిలో గెలుపొందిన 22 డిస్ట్రిబ్యూటీ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో పంట కాల్వల దుస్థితి, నీటి పారుదలలో లోపాలు, డ్రైనేజీ కాల్వల సమస్యలను డిస్ట్రిబ్యూటరి కమిటి సభ్యులు చైర్మన్‌కు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈఈ పులిపాటి వెంకటరత్నం మాట్లాడుతూ ఇటీవల జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా పరిధిలో 5.71 లక్షల ఆయకట్టుకు సంబంధించి 144 నీటి సంఘాలకు ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. ఎన్నికల ద్వారా ఏర్పడిన 22 ప్రాజెక్టు కమిటీల ద్వారా నిర్వహించిన పిసి ఎన్నికల్లో కృష్ణ వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటి ఛైర్మెన్‌గా పంతాని మురళీధరరావు, వైస్ చైర్మన్ గా నువ్వులు సునీల్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ప్రాజెక్టు కమిటి ఆధ్వర్యంలో జరిగిన తొలి కార్యవర్గ సమావేశంలో రైతులకు కావాల్సిన వనరులపై ఉపసంఘాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వ్యవస్థ ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుతం నీటిపారుదల వ్యవస్థ బాగుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమర్ధవంతమైన నీటి సరఫరా, వ్యవసాయ ఉత్పత్తులు, ఆర్థిక వనరులు అభివృద్ధి, నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచటానికి నీటి సంఘాల కృషి చేయాలని తెలిపారు. రైతుల పంటలకు సకాలంలో నీటి సరఫరా అందిస్తామన్నారు. వైస్ చైర్మన్ నువ్వుల సునీల్ చౌదరి మాట్లాడుతూ ఎగువ నుంచి దిగువ పంటలకు నీరు అందించేలా వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. డ్రైనేజీ కాల్వలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రైతులకు సకాలంలో నీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెనాలి కెడబ్ల్యూడి కార్యాలయ పర్యవేక్షణాధికారి డిపి అనిల్ కుమార్, నరసరావుపేట ఎన్ఎస్‌పి ఇరిగేషన్ ఇన్‌ఛార్జి ఇఇ ఎవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ వంతాని మురళీధర్

17 నుండి ట్రేడ్‌లైసెన్స్‌లపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో జనవరి 17వ తేదీ నుండి డిఅండ్ఒ ట్రేడ్ లైసెన్స్‌లపై చేపట్టనున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పదో తేదీలోపు శానీటరీ డివిజన్ల వారీగా ట్రేడ్ లైసెన్స్‌లపై సమగ్ర నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులతో ట్రేడ్ లైసెన్స్‌లు, పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ వార్డు సచివాలయాల వారీగా డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్‌లు ఉండాల్సిన సంఖ్య కన్నా తక్కువగా ఉన్నాయని, నూతనంగా శానిటరీ డివిజన్ల పునర్విభజన చేసినందున ఇన్‌స్పెక్టర్లు తమ డివిజన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్‌లు, రెన్యువల్ చేసుకున్నవి, లైసెన్స్‌లు తీసుకోవాని వారి వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, నగరంలోని కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నగరంలో పారిశుధ్య విభాగ పనితీరులో మార్పు రావాలని, 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్పెషల్ శానిటేషన్ వీక్‌గా రోడ్లమీద వ్యర్థాలు, డెబ్రిస్ తొలగించాలన్నారు. ఇప్పటికే నూతనంగా డంపర్ బిన్లను, పుష్‌కాట్స్‌ని అందించామని, డివిజన్ల వారీగా అవసరం మేరకు అదనపు ట్రాక్టర్లను కూడా ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చామన్నారు. 802 మైక్రో పాకెట్స్ వారీగా మెరుగైన పారిశుధ్యం కోసం కృషి చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజారోగ్య కార్మికులు ఎవ్వరూ సూపర్వైజర్ల బాధ్యతల్లో ఉండకూడదన్నారు. ప్రజారోగ్య విభాగం నుండి అందించే సేవలు నిర్దేశిత గడువులోగా అందించాలని, శానిటరీ సూపర్వైజర్లు గడువులోగా అందించని సిబ్బంది, ఇన్‌స్పెక్టర్లపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఈనెల 10వ తేదీ నాటికి నగరంలో రోడ్లమీద ఆవులు, ఎద్దులు ఉండడానికి వీలు లేదని, వాటిని పట్టుకొని జిఎంసి గోశాలకు తరలించాలన్నారు. సమావేశంలో సిఎంఓ వాచ్ఓ డాక్టర్ శోభారాణి, డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, బయాల జిస్ట్ మధుసూదన్, ఏఎంహెచ్‌ఓలు ఆనందకుమార్, రాంబాబు, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా,పిఎన్ఎం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా సంఘాలు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నూతక్కి గ్రామంలోని వేణు గోపాల స్వామి గుడి వద్ద సంక్రాంతి సంబరాల ఆటలు పోటీలు మ్యూజికల్ చైర్స్ ముగ్గుల పోటీ యువకులకు పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు బహుమతుల ప్రధానోత్సవం సభ జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వల్లూరు భారతి, కే కరుణాకర్ ,ఆర్.వి రాఘవయ్య ఎన్ శ్రీనివాస్, బి సుబ్బారెడ్డి, టి సీతారామయ్య, బి పిచ్చిరెడ్డి క్రీడాకారులు కళాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఆటల పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

సంక్రాంతి పండుగ సందర్భంగా డివైఎఫ్ఐ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో అనేక ప్రాంతా లలో ఆటల పోటీలు నిర్వహించాలని మాజీ డివైఎఫ్ఐ నాయకులు వివిధ జవహర్లాల్ అన్నారు. మంగళగిరి డివైఎఫ్ఐ కార్యాలయంలో గురువారం డివైఎఫ్ఐ నాయకులు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జవహర్లాల్ తన ప్రసంగానికి కొనసాగిస్తూ నేడు పాలకవర్గాలు అవలంబిస్తున్న విధానాల వలన నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయిందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించే పరిస్థితిలో పాలకులు లేరని విమర్శించారు. అనంతరం 9 మందితో డివైఎఫ్ఐ పట్టణ కన్వినింగ్ కమిటీ ఏర్పడింది. కన్వీనర్‌గా ఎస్ గణేష్, కో కన్వీనర్‌గా ఎం రాంబాబు, చంద్ర, సభ్యులుగా ఎస్ వెంకటేష్, ఎం నాగేశ్వరావు, వేణు, ఎస్ చైతన్య, ఎస్ నాగేశ్వరరావు, పి అన్వర్లు ఎన్నికయ్యారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సీనియర్ నాయకులు జె వి రాఘవులు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు ఎం చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యువకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

ప్రజారోగ్యవేదిక, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రజా ఆరోగ్య వేదిక, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా జరిపిన పోరాటం వలన రాష్ట్ర మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఆసుపత్రి నిర్మాణానికి 52 కోట్లు మంజూరు చేయడం, అదేవిధంగా అన్ని వసతులతో చిన్నకాకాని క్యాన్సర్ హాస్పటల్ ప్రాంగణంలో 10 ఎకరాలలో నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. గురువారం మంగళగిరి పట్టణంలోని డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ ఆసుపత్రిలో ప్రజా ఆరోగ్య వేదిక, సాధన కమిటీ సమావేశంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానించి నట్లుగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ మాజేటి వంశీకృష్ణ మీడియాకు తెలిపారు. జాతీయ రహదారి పక్కన ఆసుపత్రి నిర్మాణం జరిగితే అందరికీ వైద్యం అందుబాటులోకి వస్తుందని, ప్రభుత్వ ఆలోచనలను స్వాగతిస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి వైద్య సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. హాస్పటల్లో 72 పోస్టులను కూడా మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. సమావేశంలో ప్రజా ఏ జయరాజు, ఎం నాగేశ్వరావు, పి బాలకష్ణ, ఎస్ బాలకృష్ణ, ఎం రవి, డి నాగమణి, చిన్ని తిరుపతయ్య, ఏ ప్రభాకర్, ఎం గోవర్ధన్ రావు, వి వెంకటేశ్వరరావు, వివి ప్రసాద్, బి సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రిజిస్ట్రేషన్' బాదుడు

- భూవిలువల సవరణకు సిద్ధం
- 15 నుంచి 20 శాతం వరకు పెంపు

ప్రజాశక్తి - చిలకలూరిపేట
పట్టణ, మండల స్థాయిలో మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులు, రియల్టర్లు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చార్జీల ధాటికి విలవిలలాడిపోతున్నారు. ఇప్పుడు కొత్త సంవత్సర కానుకగా మరో బాదుడు వేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. భూముల రిజిస్ట్రేషన్ విలువ 15 నుంచి 20 శాతం వరకు పెరగనున్నాయి. పట్టణాల్లో ఇప్పటికే గజం స్థలం కొన్నాలన్నా.. ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిందే. అంతగా ధర పలుకుతోంది. కళామందిర్ సెంటర్ వెనుక భాగం, చీరాల వెళ్లే మార్గం, పసుమర్రు తదితర ప్రాంతాలతోపాటు.. మండలంలోని పోతవరం, రాజాపేట, గోపాలంవారిపాలెం తదితర గ్రామాల్లో భూముల ధరలు అధికంగా ఉన్నాయి. ఆస్తుల రేట్లు విలువకన్నా.. రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువగా ఉన్నాయి. పసుమర్రులో రిజిస్ట్రేషన్ విలువ జెండా చెట్టు వాగు దగ్గర చదరపు గజం రూ.3,300గా ఉంది. ప్రయివేటు ధర రూ.60 వేలుగా ఉంది. ప్రస్తుతం రూ.600 పెరిగినా అదే స్థలానికి సెంటు రూ.1.90 లక్షలు అవుతుంది. ప్రయివేట్ మార్కెట్ వాల్యూ పెరగడం లేదు. దీంతో ఈ భూములు బ్యాంకుల హామీలకు, ఇతరాలకు పనికొస్తాయి గానీ ప్రజల నివాసాలకు కాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోతవరం, రాజాపేట తదితర కొన్ని గ్రామాలోల పొలాలు రిజిస్ట్రేషన్ వాల్యూ ఎక్కువగా ఉండి, మార్కెట్‌లో తక్కువ ఉంది. ఈ వ్యత్యాసాలు సరి చేయకుండా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల పెంపునకు సిద్ధమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మధ్యతరగతి వారు కొద్దిపాటి స్థలం కొందామన్నా వెనకడుగు వేయాల్సిన పరిస్థితి. మరోవైపు రియల్టర్లు సైతం క్రయవిక్రయాలకు వెనుకాడుతున్నారు. ఇప్పటికే భూముల విలువ ఎక్కువగా ఉందనుకునే ప్రాంతాల్లో సుమారుగా 10 శాతం, తక్కువగా ఉందనుకున్న చోట 15- 20 శాతం వరకు పెంచాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నుంచి దీన్ని అమలు చేసేందుకు రిజిస్ట్రేషన్ అధికారులు సిద్ధమవుతున్నారు.

వాస్తవానికి జనవరి 1 నుంచి సవరణ విలువ అమల్లోకి వస్తుందని భావించినా.. ప్రభుత్వం కొద్ది రోజులు వాయిదా వేసింది. పట్టణ, గ్రామ పంచాయతీల పరిధిలో ఎక్కడ ఏ విధంగా భూమి విలువను పెంచాలనే దానిపై ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసిన జిల్లా అధికారులు.. ప్రభుత్వానికి పంపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్
మాచర్ల మండలం పెద్ద అనుపు చెంచుకాలనీలో రంగం రమణ(40) అనారోగ్యంతో మృతి చెందారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో టిడిపి నాయకుడు కొల్లూరి వెంకట్రామయ్య.. గురువారం రమణ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - అమరావతి
ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై అమలు చేయాల్సిన కార్యక్రమాల గురించి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. కోర్సు డైరెక్టర్‌గా సి.హెచ్.శివబాబు, మండల విద్యాశాఖ అధికారి, రిసోర్స్ పర్సన్స్‌గా షేక్ కాలేషా వలి, విప్పర్ల అరుణ రావు, పి.హనుమంతరావు శిక్షణ ఇచ్చారు. పాఠశాల బలోపేతానికి సహాయ సహకారాలను అందించాలని కోరారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్
సత్తెనపల్లి జెడ్‌పి పాఠశాల (సుగాలీ)కు రూ.20 వేలతో క్రీడాసామగ్రిని టిడిపి నాయకులు సమకూర్చారు. వీటిని హెచ్ఎం లత ప్రియదర్శినికి గురువారం అందించారు. కార్యక్రమంలో నాయకులు చౌటా శ్రీనివాసరావు, గుంటూరు ఆశీర్వాదం, పిఇటి రియాజ్, నరసింహారావు, సుధారాణి పాల్గొన్నారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ధనలక్ష్మి విద్యార్థినులు

ప్రజాశక్తి-ఈపూరు
ఏపి వాలీబాల్ జట్టుకు ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థినులు శివపార్వతి, ఎం.రాజేశ్వరి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు తెలిపారు. గత నెల 27న విజయవాడలోని ఐజిఎంసి స్టేడియంలో జరిగిన వాలీబాల్ సీనియర్స్ విభాగంలో ప్రతిభ కనబరిచిన శివపార్వతి రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 29, 30వ తేదీల్లో గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాల వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన రాజేశ్వరి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ఎంపికై ఈ నెలలో జప్పియార్ యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్‌జోన్ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. వీరిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్.అరవింద్, కె.వంశీ అభినందించారు.

'వైసీపీ పాలనలో ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు'

ప్రజాశక్తి - వినుకొండ
ఐదేళ్ల వైసిపి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం నిర్లక్ష్యానికి గురైందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆరోగ్యశ్రీ తిరిగి పునర్జీవం పోసుకొని, పేదలకు మెరుగైన వైద్యం అందిస్తోందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలను ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటోందని తెలిపారు. వినుకొండ చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 31 మంది లబ్ధిదారులకు రూ.68 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తెనపల్లి రూరల్ : కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సిఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదార్లకు గురువారం అందించారు. రాజుపాలెం మండలం ఉప్పలపాడుకు చెందిన పోలిపోయిన బ్రహ్మంకు రూ.2,48,574, మొక్కపాడుకు చెందిన కన్నదం వెంకట శివకుమారికి రూ.1.80 లక్షలు, నెమలిపురికి చెందిన బెల్లంకొండ అన్నపూర్ణమ్మకు రూ.1.80 లక్షలు, సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామానికి చెందిన అన్నదాసు వెంకటేశ్వర్లుకు రూ.2 లక్షలు, గొల్లపల్లి శ్రీలక్ష్మికి రూ.లక్ష, జక్కా లక్ష్మీకి రూ.90 వేలు, ఇనుకొల్లు సీతారావమ్మకు రూ.1.80 లక్షలు, అబ్బూరుకు చెందిన మానుకొండ భూపాయరావుకు 1.21 లక్షలు, సత్తెనపల్లికి చెందిన వెంకటేశ్వర్లుకు రూ.51 వేల చెక్కులను అందించారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యేలు

పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

ప్రజాశక్తి - దాచేపల్లి
ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు పిడుగురాళ్ల మండలంలోని శాంతినగర్ గ్రామంలో టంటం రోటోటిక్ స్కూల్‌లో గురువారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. మొత్తం ఏడుగురు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-ఈపూరు
పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీలు భాగస్వామ్యం కావాలని ఎంఈఓ రామతులసి అన్నారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో యాజమాన్య కమిటీ ఛైర్మన్లు, హెచ్ఎంలకు గురువారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాలలపై యాజమాన్య కమిటీల పర్యవేక్షణ ఉండాలన్నారు. కమిటీల బాధ్యతలు, హక్కులను, విద్యాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలను రిసోర్స్ పర్సన్లు వివరించారు. బాలల సంరక్షణ విధానాలను చెప్పారు. కార్యక్రమంలో ఈపూరు జెడ్‌పి పాఠశాల హెచ్ఎం ఎన్.రామకృష్ణారెడ్డి, రిసోర్స్ పర్సన్లు కోట యోగేశ్వరరావు, షేక్ ఖాసిం సైదులు, నందిగం చిన్న నాగరాజు పాల్గొన్నారు.

సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలి

ప్రజాశక్తి - వినుకొండ
విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను సమర్థంగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కోరారు. టీచర్లు చెప్పిన పాఠాలు, విద్యార్థుల క్రమశిక్షణ, సాధన విజయానికి కీలకమైనవని అన్నారు. నూజెండ్ల గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కులు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా పెద్దపీట వేయాలని విద్యార్థులకు సూచించారు. 'మీ విజయం కేవలం మార్కులపై ఆధారపడి ఉండకూడదు.

సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా మారాలి. ఒక మంచి వ్యక్తి వేల మందికి ఆదర్శం అవుతాడు" అని సూచించారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి - వినుకొండ
పేద ప్రజల సంక్షేమం కోసం శాంతి ఆశ్రమం హిమాలయ గురూజీ, వారి శిష్యబృందం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఆశ్రమం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వినుకొండ ప్రాంతంలో పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి శాంతి ఆశ్రమం వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

'సమగ్రాభివృద్ధికి సమన్వయంతో ముందుకు..'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్లాలని.. ప్రజాపాలన పథకాలు అర్హు లకు అందేలా పనిచేయాలని ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ కోరారు. నూతన సంవత్సరం సంద ర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుకు భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. అనంతరం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో తీసుకున్న వినూత్న నిర్ణయాలు ప్రజలతో మమేకమయ్యేందుకు దోహదపడ్డాయన్నారు. 2025 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడ్డాయని, జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణలో, సంఘ విద్రోహచర్యలను నిరోధించేందుకు చేస్తున్న కృషి సత్ఫలితాలు ఇచ్చిందని వెల్లడించారు.

పలు గ్రామాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-పెదకూరపాడు
వ్యాధుల నిర్ధారణ పట్ల మెరుగైన స్క్రీనింగ్ చేయాలని ఆర్పిఎస్కే కోఆర్డినేటర్ స్వర్ణ రాజేశ్వరి సూచించారు. గురువారం పెదకూరపాడు, తాళ్లూరులో ఆమె పర్యటించారు.

అసంక్రమిత వ్యాధుల నిర్ధారణకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెలుగొండ రెడ్డి, ఆదిత్య, సూపర్వైజర్ దిలీప్, సిహెచ్ అనుపమ, ఏఎన్ఎం రాణి, గ్రేసమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 3 జనవరి 2025

ప్రాణాలు పోతున్నా.. పరిహారం చెల్లించరా?

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు(ఇన్‌సెట్లో) కార్మికుల ఇబ్బందులను తెలుసుకుంటూ..

ఏసీసీ అక్రమ లాకౌట్ కారణంగా కంపెనీలో పనిచేసిన అనేక కార్మిక కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతున్నాయి. అనారోగ్యాల బారిన పడి.. వైద్యచికిత్సకు సైతం ఆర్థిక స్తోమత లేక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారినా.. తమకు నష్టపరిహారం అందడం లేదని ఏసీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ శ్రమశక్తితో సిమెంట్ కంపెనీకి లాభాలు తెచ్చి పెట్టిన కార్మికులు.. నేడు జబ్బుల బారిన పడి వైద్యానికి డబ్బులు లేక, కనీసం పెన్షన్ రాక జీవితాలు వెళ్లదీసుకుంటున్న పరిస్థితి నెలకొందని కన్నీటి పర్యంతమవుతున్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో గురువారం ఏసీసీ కార్మికులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ.. ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏళ్లుగా సిమెంట్ కంపెనీలో పని చేసిన ఏనుగుల సుబ్బారావు అనే కార్మికుడు మాట్లాడుతూ.. బైపాస్ సర్జరీ జరిగి, మందులు వాడుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నానని వాపోయాడు. తన భార్య ఏనుగుల భాగ్యలక్ష్మి బ్రెయిన్‌కు కణితి ఏర్పడటం వల్ల మంచానికే పరిమితం అయ్యిందని, కనీసం ఆసుపత్రికి కూడా తీసుకెళ్లలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. భార్యాభర్తల్లో ఒకరికైనా కనీసం పెన్షన్ కూడా రావడం లేదని, ఇల్లు కూడా గడవని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన చెందాడు. మరో కార్మికుడు మల్లెల గురవయ్య మాట్లాడుతూ.. తీవ్ర అనారోగ్యానికి గురై, నడవలేని స్థితిలో ఉన్నానని, తనకు నష్టపరిహారం ఇప్పించాలని కార్మిక సంఘ నాయకుల వద్ద మొరపెట్టుకున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ.. కార్మికుల ప్రాణాలు పోతున్నా, ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏసీసీ కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీఫెన్, ఆదినారాయణ, సూర్యప్రకాష్, అంకయ్య, ఆశీర్వాదం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

30వ రోజుకు చేరిన దీక్షలు

తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏసీసీ కార్మికుల దీక్షలు గురువారంతో 30వ రోజుకు చేరాయి. రిలే దీక్షలను దుర్గారావు ప్రారంభించారు.

డ్రైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో మరమ్మతులకు గురైన డ్రైన్ల స్థానంలో నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ఆదేశించారు. గురువారం స్థానిక సంపత్‌నగర్ 2వలైన్ పార్క్‌రోడ్డు, శంగేరి శారద పరమేశ్వరి గుడి రోడ్డు, అయ్యప్పస్వామి గుడి రోడ్లలో పర్యటించారు. సదరు ప్రాంతాల్లో నూతన డ్రైన్లు నిర్మించటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు మేయర్‌ను కలిసి రహదారి సమస్యపై వివరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిఈఈ మధుసూదనరావు, ఎఈ తైజ, వైసిపి 20వ డివిజన్ అధ్యక్షులు కంతేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కటకంశెట్టి చిన్న వీరయ్య 22వ వర్ధంతి సందర్భంగా గురువారం తెనాలి ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 300 మంది రోగులకు, వారి సహాయకులకు కటకంశెట్టి ఏడుకొండలు, మల్లీశ్వరి దంపతులు అల్పాహారం అందజేశారు.

4న మేడికొండూరు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 4న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తోట చందన తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనుల అజెండా సమావేశ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పాఠశాల విద్యాప్రగతిలో సమష్టి భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి-చేబ్రోలు

మండలంలోని ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్లకు, ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. నారాకోడూరు జీపీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాయల సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి మంచి భవిష్యత్తు, అభివృద్ధిని సాధించాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఆరోగ్యవంతమైన సంబంధాలు ఉండాలని చెప్పారు. పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయులు సమష్టిగా పాఠశాల విద్య ప్రగతిలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

శిక్షణ కార్యక్రమం

పెదనందిపాడు: మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్‌లతో ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం స్థానిక జడ్పీ పాఠశాలలో పెదనందిపాడు విద్య శాఖ అధికారులు ముద్దన శ్రీనివాసరావు, పోపూరి జాకబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ ఎస్.శ్రీనివాసరావు, ఎం.జగదీశ్వరరావు, బి.అంకమ్మరావు, షేక్ రహీం తదితరులు పలు అంశాలపై వివరించారు.

స్వర్ణోత్సవ మహాసభలకు తరలిరావాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-చేబ్రోలు

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వాన గోడపత్రికలను గురువారం చేబ్రోలు మండల కార్యాలయం ఉపాధ్యాయ భవన్‌లో ఫెడరేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ నెల 5వ తేదీ నుంచి కాకినాడ లో జరగనున్న మహాసభల్లో మండలం నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొనాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహాసభలను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం స్వర్ణోత్సవ మహాసభలు కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయరాజు, పి.పార్థసారథి, సహాధ్యక్షులు శ్రీనివాసరావు, కోశాధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పెదనందిపాడు: మండలం కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) క్యాలెండర్, డైరీలను ఎంఈఓలు ముద్దన శ్రీనివాసరావు, పోపూరి జాకబ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూటీఎఫ్ యూనియన్ నాయకులు విద్యా రంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ముద్దన సత్యనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు నూనె రామకృష్ణ, ఎస్.పాణిరెడ్డి, కోశాధికారి ఉండవల్లి చంద్రశేఖర్, సభ్యులు జాగర్లమూడి శివయ్య, మూకిరి మోహనరావు, ఉయ్యూరు వెంకటేశ్వర్లు, దీప్తి, లోవిందు రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

కొల్లిపర : ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు కాకినాడలో జరగనున్న యుటిఎఫ్ మహాసభల్లో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు కోరారు. కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణోత్సవాల కరపత్రాలను, యూటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారులు సాల్మన్ రాజు, రూస్విలత చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. నాయకులు కేదార్‌నాథ్, వరప్రసాద్, కుమార్, షేక్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకూ సాగునీరు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెదనందిపాడు

కాలువల చివరి ఆయకట్టు భూములు కూడా సస్యశ్యామలం కావాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనులు చేస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మండలంలోని పాత మద్రాస్ రోడ్డులో అబ్బినేనిగుంటపాలెం, వరగాని గ్రామాల మధ్య ఉన్న మల్లాయపాలెం మేజర్ కాలువ పూడికతీత పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి రైతులను మోసం చేసే మాటల ప్రభుత్వం తమ కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్ కల్లూరి కుసుమ, వైస్ చైర్మన్ మండవ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు విక్రయాల సుబ్బారావు, నువ్వుల సునీల్, బత్తిన వేణు, మాదినేని శౌరిబాబు, జనసేన నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, ఎన్ఎస్‌పీ డీఈ డి.శ్రీనివాసరావు, ఏఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చేబ్రోలు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి రవి శేఖర్, తోట్టపాలెం నాయకులు గుడిపూడి అశోక్, సౌపాటి వెంకటరావు, బాణాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చేబ్రోలు మండల పాస్టర్ల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే ధూళిపాళ్లను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాల యాజమాన్య కమిటీపై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించడానికి ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు దోహదపడతాయని తెనాలి మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం కొత్తపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.లక్ష్మీనారాయణ, విజయంతి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తెనాలి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసి సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించుకోవడం ముదావహమన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలు, బాలల హక్కుల పరిరక్షణ, ఎస్ఎంసి విధివిధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు, పరిష్కారం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామన్నారు. ఎంఈఓ జయంతిబాబు మాట్లాడుతూ ఆవాస ప్రాంతంలో బడి వయస్సు కలిగిన పిల్లలను వంద శాతం నమోదుకు అవసరమైన సమాచారం తీసుకోవడం పాఠశాల యాజమాన్య కమిటీ ప్రధాన బాధ్యతని తెలిపారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, ఎంఈఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మా పరిశ్రమను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్స్ సైన్సెస్‌ను పిఎంశ్రీ కెవిఆర్ జెడ్పి హైస్కూల్ విద్యార్థులు గురువారం సందర్శించారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మైక్రో బయాలజీ ల్యాబ్‌లతో పాటు వివిధ మొక్కలకు సంబంధించిన విశేషాల గురించి తెలుసుకున్నారు. ఔషధ గుణాలు కలిగి ఉన్న వివిధ రకాల మొక్కలు, టాబ్లెట్స్ తయారీ, డ్రగ్స్ పరీక్షా విధానం గురించి ఇన్స్టిట్యూట్ సందర్శన ద్వారా తెలుసుకున్నారు. ఇటువంటి సందర్శనల ద్వారా వారికి విద్య, విజ్ఞాన సంబంధమైన విషయాలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

ఆదర్శ గ్రామాలకు తోడ్పాటు అందించండి

ప్రజాశక్తి-చేబ్రోలు

చట్టబద్ధమైన గ్రామసభలలో పౌరులు పాల్గొని, మెరుగైన అవగాహనతో గ్రామాలను ఆదర్శంగా మార్చుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని గొడవర్రు గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ గ్రామాల సుస్థిరాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సహకారం అందిస్తుందని చెప్పారు. దీనిని సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతోపాటు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. అనంతరం గ్రామంలోని ఎన్‌డబ్ల్యు పీసీ షెడ్డును సందర్శించారు.

ప్రశాంతంగా బిపిఇడి, ఎంపిఇడి పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీపీఈడీ, ఎంపిఇడి మూడవ సెమిస్టర్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు తెలిపారు. వర్సిటీలోని యోగా కేంద్రంలో జరుగుతున్న ఈ పరీక్షల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తనిఖీ చేశారు. మంచినీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్ సౌకర్యాలు సరిగా లేకపోవడం గుర్తించారు. వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి .సూర్యనారాయణకు ఆదేశాలు జారీ చేశారు. కొందరు విద్యార్థులు హాల్ టికెట్ లేకుండా పరీక్షకు హాజరవడం పరీక్షల కో ఆర్డినేటర్ పరిశీలించారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను ఎగ్జామ్స్ సెంటర్ నుంచి బయటకు పంపారు. సదరు విద్యార్థులు హాల్ టికెట్లు తెచ్చుకున్న అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ అనుమతితో పరీక్ష రాసేందుకు అనుమతి ఇచ్చినట్లు పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం .సుబ్బారావు తెలిపారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో విజ్ఞాన్స్ అధినేత రత్తయ్య తదితరులు

సౌత్‌జోన్ యూత్ ఫెస్ట్‌లో విజ్ఞాన్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన 38వ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఇంటర్-యూనివర్సిటీ సౌత్‌జోన్ ఫెస్టివల్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్‌చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజులు పాటు నిర్వహించిన 38వ ఏఐయూ ఇంటర్-యూనివర్సిటీ సౌత్‌జోన్ ఫెస్టివల్‌లో తమ విద్యార్థులు పాల్గొని మొత్తం 12 బహుమతులను సాధించారని వెల్లడించారు. వెస్ట్రన్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్‌ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ, వెస్ట్రన్ వోకల్ సోలో, ఎలక్యూషన్, స్కిట్, మైమ్, ఫోక్ ఆర్కెస్ట్రా, డిబేట్, కార్టూనింగ్, రంగోలి విభాగాల్లో సత్తాచాటి బహుమతులు గెలుపొందారని తెలియజేశారు. వెస్ట్రన్ ఇన్‌స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ విభాగాల్లో అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారని వెల్లడించారు. వీరికి నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో మార్చి 3 నుంచి 7వ తారీఖు మధ్యలో జాతీయస్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులతోపాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీకి 'నాక్' గుర్తింపు

నాక్ గుర్తింపు పత్రాలు చూపిస్తున్న జూపూడి రంగరాజు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపు వచ్చినట్లు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూద నరావు తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల చైర్మన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2024 నవంబర్ 5,6 తేదీలలో జరిగిన నాక్ పీర్ కమిటి సందర్శన సమయంలో అవసరమైన వివరాలను క్రోడీకరించి, నివేదిక తయారు చేయటంలో కృషి చేసిన అధ్యాపక, సిబ్బందికి అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి, ఫార్మసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పించాలని అన్నారు. బయో టెక్నాలజీ, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలైటిక్స్‌పై విద్యార్థులకు శిక్షణా తరగతులునిర్వహించి ఆయా రంగాలలో నిష్ణాతులుగా తయారు చేయాలన్నారు.

ఎఎన్‌యు వాలీబాల్ జట్టుకు సెయింట్ ఆన్స్ విద్యార్థిని ఎంపిక

హారికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-గుంటూరు : ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన అంతర కళాశాల స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపి యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కాలేజి విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య.టి గురువారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో బిఎస్సీ ప్రధమ సంవత్సరం చదువుతున్న పి.హారిక ఉత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ జట్టుకు ఎంపికైందన్నారు. జనవరి 5 నుండి 11వ తేదీ వరకూ చెన్నైలో జరిగే పోటీల్లో యూనివర్సిటీ జట్టులోనూ రాణించి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. విద్యార్థినిని అభినందించిన వారిలో ఫిజికల్ డైరెక్టర్ ఎన్.వి.జిబాలశౌరెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

శంకర్‌విలాస్ ఆర్‌ఒబి నిర్మాణానికి ట్రాఫిక్ మళ్లింపు

ప్రత్యామ్నాయ మార్గాలపై ఎస్పీ, నగర కమిషనర్‌తో కలెక్టర్ సమీక్ష

మ్యాప్‌ల ద్వారా ప్రత్యామ్నాయ రూట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రహదారులకు ట్రాఫిక్ మళ్లింపునకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో నగరంలో ట్రాఫిక్ మళ్లింపు మార్గాలపై సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ మళ్లింపు రహదారులను మ్యాప్‌ల ద్వారా కలెక్టర్ నాగలక్ష్మికి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌కు నగర కమిషనర్ వివరించారు. ప్రాథమిక ప్లానింగ్ ప్రకారం అమరావతి రోడ్డు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు ఇన్నర్ రోడ్డు మీదగా బస్టాండ్ వైపునకు, లైట్‌మోటర్ వాహనాలు పొట్టి శ్రీరాముల నగర్ జంక్షన్ నుంచి మూడు వంతెనల వైపునకు, లక్ష్మీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు లాడ్జి సెంటరు నుంచి కంకరగుంట ఆర్వోబీ వైపునకు, పాఠశాల బస్సులు, ఇతర అత్యవసర భారీ వాహనాలు కంకరగుంట ఓవర్ బ్రిడ్జ్ మీద నుంచి గుజ్జనగుండ్ల వైపునకు మళ్లించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద నూతనంగా నిర్మించే రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఎలైన్మెంట్ డిజైన్లు ఫైనల్ అయినందున నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్లించేందుకు నిర్దేశించిన రహదారుల విస్తరణ, అభివృద్ధికి మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ మళ్లింపు చేసే ప్రత్యామ్నాయ రహదారులలో ఆక్రమణలు తొలగించటంతో పాటు, వాహనాలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాత బ్రిడ్జ్ కూల్చివేసిన వెంటనే రహదారి విస్తరణ చేసిన ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మూసివేసిన బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు రైల్వే గేటును తిరిగి ఓపెన్ చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని రైల్వే అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ట్రాఫిక్ డీఎస్పీలు సీతారామయ్య, రమేష్, డివిజనల్ రైల్వే అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజరు ముఖేష్‌సింగ్, ఆర్అండ్‌బి ఈఈ విశ్వనాథరెడ్డి, సిటీప్లానర్ రాంబాబు, సీఐలు అశోక్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో కాలానుగుణంగా వస్తున్న మార్పులను బట్టి, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే విధంగా ఇంజనీరింగ్ విద్య ఉండాలని ఆ దిశగా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి ఎ.ఎన్.యు. ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులకు సూచించారు. ఎ.ఎన్.యు. ఇంజినీరింగ్ కళాశాల పీఠాధిపతి ఆచార్య డాక్టర్ కొల్లా శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ బోయపాటి పూర్ణ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య కె.మధు మూర్తిని గురువారం గౌరవ పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య కె.మధుమూర్తి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిత ఉండేలా నూతన సాంకేతిక పద్ధతులైన ఎఐ, డేటా సైన్స్,సైబర్ సెక్యూరిటీలపై పాఠ్య ప్రణాళికలను రూపొందించి, విద్యార్థులలో సృజనాత్మకత, సామర్థ్యాలను ద్విగ్వుణీకృతం చేయాలని పేర్కొన్నారు.

సదరన్ సర్టిఫికెట్ల పున:పరిశీలనకు ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మీ

విభిన్నప్రతిభావంతుల కేటగిరిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల సదరన్ సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డీఆర్డీఏ, వైద్యారోగ్యశాఖ, మున్సిపల్, పంచాయితీ, గ్రామ వార్డు సచివాలయ శాఖల అధికారులు సమన్వయంతో వైద్యాధికారులతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఎన్‌టిఆర్ భరోసా సదరన్ సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్ ప్రక్రియపై కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ తొలి విడతలో మంచానికే పరిమితమైన విభిన్న ప్రతిభావంతులు (85 శాతం వైకల్యం) సదరన్ సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్‌ను డోర్ టూ డోర్ వెళ్ళి ప్రత్యేక బృందాలు పరిశీలించేలా రూట్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సిఇఒ జ్యోతిబసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి , డీపీఓ సాయికుమార్, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ విజయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దేహదారుఢ్య పరీక్షల్లో 167 మందికి అర్హత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు గురువారం కూడా కొనసాగాయి. దేహదారుఢ్య పరీక్షలకు 264 మంది హాజరవగా, వారిలో 18 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుతిరిగారు. మిగిలిన 246 మంది అభ్యర్థులకు శరీర కొలత పరీక్షలు నిర్వహించగా వారిలో 31 మంది చాతి, ఎత్తు వంటి కొలతలు సరిపోకపోవడం వల్ల తిరస్కరించారు. మిగిలిన 215 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 33 మంది అనర్హులు కాగా 182 మంది తదుపరి పరీక్షల కొరకు అర్హత సాధించారు. 182 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా వారిలో 68 మంది అర్హత సాధించగా 114 మంది అనర్హతకు గురయ్యారు. 182 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా వారిలో 167 మంది అర్హత సాధించగా 15 మంది అనర్హతకు గురయ్యారు. మొత్తం 246 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించగా వారిలో 167మంది అర్హత సాధించారు. మిగతా 79 మంది ౦ంది అనర్హులు అయ్యారు. కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షల నిర్వహణ తీరును ప్రతి ఘట్టంలో స్వయంగా పరిశీలించి, పరీక్షల నిర్వహణ అధికారులకు జిల్లా ఎస్‌పి పలు సూచనలు చేశారు. అదనపు ఎస్‌పి లు సుప్రజ, హనుమంతు పలు అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహిళా అభ్యర్థులకు పరీక్షలు

మహిళా అభ్యర్థులకు శుక్ర,శని, సోమవారాల్లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. పోలీస్ పరేడ్ మైదానంలో రేపటి నుండి మూడు రోజులపాటు అనగా జనవరి 3వ తేదీ, 4వ తేదీ మరియు 6వ తేదీన జరగనున్న మహిళ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షల నిమిత్తం మహిళా పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. 3వ తేది 530 మందికి, 4వ తేదీ 535 మందికి, 6వ తేదీ 536 మందికి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్నందు వల్ల పురుష అభ్యర్థులకు తిరిగి ఏడో తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని పురుష అభ్యర్థులు గమనించాలన్నారు.

జిఎంసిలో పట్టణ ప్రణాళిక విభాగం

నేడు ఓపెన్ ఫోరం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అంశా లపై అర్జీలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉద యం 10 గంటల నుండి ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు, లైసెన్స్ ఇంజినీర్లు, తమ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఫోరంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.